**SET-4**

**Series HRK** | **Code No. 11**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **10** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **16** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# SUMMATIVE ASSESSMENT – II

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 90*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 90*

*The Question Paper is divided into* ***four*** *sections :*

| | |
|---|---|
| Section A : Reading Comprehension | *12 marks* |
| Section B : Writing | *18 marks* |
| Section C : Grammar | *20 marks* |
| Section D : Literature | *40 marks* |

## విభాగం - ఎ

**1.** క్రింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *6×2=12*

మణిపూరక రాజ్యాధీశుడు బభ్రువాహనుడు. అర్జునుడు ఆదేశ ప్రవేశం గావించగానే తీర్థయాత్రాకాలంలో తాను వివాహమాడిన చిత్రాంగద తనయుడు ఆతనికి ఎదురొడ్డాడు. పులి కడుపున పులిపిల్లే పుడుతుందనే లోకోక్తిని సార్థకం చేస్తూ ఆతడు తండ్రిని ఆడ్డగించి, పోరి కడకు నాగాస్త్రంచే వానిని బంధీకృతుణ్ణి గావించి మాతృమూర్తి వద్దకు తీసుకెళ్ళాడు. స్పృహలో లేని పాండవ మధ్యముని గాంచిన చిత్రాంగద తన నందనుని కార్యమునకు కడు వగచి శీఘ్రమే నాగలోకముచేరి తన సవతి ఉలూచి చెంతనున్న సంజీవనీ మణిని తెచ్చి ఇంద్ర తనయునికి స్పృశింపజేసి వానిని పునరుజ్జీవితుని గావించింది. కొద్ది దినములు ఆట విశ్రాంతి గైకొన్న విజయుడు దిగ్విజయుడై ఆశ్వయాత్ర పూర్తి చేసి హస్తినాపురమునకు విచ్చేసి అగ్రజునకు ఆ అశ్వమును అప్పగించాడు. అంతట ధర్మనందనుండు అశ్వమేధయాగాన్ని వైభవోపేతంగా జరిపి విప్రులకు, ఆహూతులకు, అభ్యాగతులకు క్రమంగా గో, భూ, సువర్ణదానాలు గావించాడు. పితామహుడైన వ్యాసునకు రాజ్యాన్నే కానుకగా ఈబూనగా ఋషులకు రాజ్యామేలయని యాతడు సున్నితముగా తిరస్కరించాడు. దీనితో ఫల్గుణుని, ధర్మజుని కీర్తి స్వర్గ, పాతాళ పర్యంతం వ్యాపించింది.

**ప్రశ్నలు :**

(i) చిత్రాంగద బాధకు కారణం

(అ) అర్జునుడు స్పృహలో లేకపోవడం

(ఆ) అర్జునుడు బంధింపబడి ఉండడం

(ఇ) కొడుకే తండ్రిని బంధించి తీసుకురావడం

(ఈ) పైవన్ని

(ii) ధర్మరాజు పాలిస్తున్న నగరం

(అ) మణిపూరక

(ఆ) ఇంద్రలోకం

(ఇ) పాతాళం

(ఈ) హస్తినాపురం

(iii) పై గద్యాంశం ఆధారంగా అర్జునునకు గల నాలుగు పేర్లు

(అ) బభ్రువాహనుడు, ధర్మనందనుడు, విజయుడు, ఇంద్రతనయుడు

(ఆ) పాండవ మధ్యముడు, విజయుడు, ఫల్గుణుడు, ఇంద్రతనయుడు

(ఇ) ధర్మనందనుడు, ఉలూపి, అగ్రజుడు, వ్యాసుడు

(ఈ) పితామహుడు, ధర్మకీర్తి, చిత్రాంగదుడు, పాండవాగ్రజుడు

(iv) వ్యాసునకు ధర్మవందనుడు రాజ్యాన్ని కానుకగా ఇవ్వబోగా

(అ) వ్యాసుడు నవ్వి ఊరుకున్నాడు

(ఆ) కానుక స్వీకరించాడు

(ఇ) సున్నితంగా తిరస్కరించాడు

(ఈ) బాధవడ్డాడు

(v) ఉలూచి భర్త

(అ) వ్యాసుడు

(ఆ) ధర్మనందనుడు

(ఇ) బభ్రువాహనుడు

(ఈ) అర్జునుడు

(vi) తిరస్కారము – వ్యతిరేకపదం

(అ) అంగీకారము

(ఆ) సాక్షాత్కారము

(ఇ) నమస్కారము

(ఈ) అనంగీకారము

## విభాగం – బి

**2.** క్రింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి : *1×8=8*

105 ప్రశాంతనగర్ రాజమండ్రి నివాసియైన మాధవ్ / మాధవి – నగర రోడ్ల దుస్థితి గురించి మున్సిపల్ కమీషనర్, రాజమండ్రి వారికి రాస్తున్నట్లుగా లేఖ.

**3.** ఈ కింది వానిలో ఏదైనా **ఒక** విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *1×10=10*

(i) ఇంటర్నెట్

(ii) అడవుల సంరక్షణ

(iii) నీకు నచ్చిన క్రీడాకారుడు

(iv) సమాచార హక్కు చట్టం

## విభాగం – సి

**4.** ఈ కింది పద్యపాదాన్ని గణవిభజన చేసి దిగువ ప్రశ్నలకీయబడిన జవాబుల్లో సరియైనదాన్ని ఎన్నుకొని రాయండి : *4×1=4*

ప్రారంభించిన వేదపాఠమునకున్ బ్రత్యూహమౌనంచునో

(i) పై పాదంలోని గణాలు

(అ) స భ ర న మ య వ

(ఆ) మ స జ స త త గ

(ఇ) భ ర న భ భ ర వ

(ఈ) న జ భ జ జ జ ర

(ii) పై పాదంలో యతిమైత్రి గల అక్షరాలు

(అ) ప్రా – హా

(ఆ) ప్రా – బ్ర

(ఇ) ర – త్యూ

(ఈ) ప్రా – మౌ

(iii) పై పాదం ఏ పద్యానికి చెందింది

(అ) సీసం

(ఆ) శార్దూలం

(ఇ) కందం

(ఈ) మత్తేభం

(iv) పై పాదం లో మూడక్షరాల గణాలు ఎన్ని ఉన్నాయి ?

(అ) 5

(ఆ) 6

(ఇ) 4

(ఈ) 7

**5.** క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనది ఎన్నుకొని రాయండి : *4×1=4*

(i) శివాజీ కళ్యాణి దుర్గాన్ని జయించాడు. సాహస వీరులకు సాధ్యంకానిది లేదు కదా !

ఇందులోని అలంకారం

(అ) ఉపమాలంకారం

(ఆ) క్రమాలంకారం

(ఇ) ఆతిశయోక్తి అలంకారం

(ఈ) అర్థాంతరన్యాసాలంకారం

(ii) అతిశయోక్తి అలంకార లక్షణం

(అ) ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించడం

(ఆ) ఉపమేయాన్ని ఉన్నదానికన్నా అధికం చేసి చెప్పడం

(ఇ) మొదట చెప్పిన విషయానికి అదేక్రమంలో అన్వయం చెప్పడం

(ఈ) ఉపమేయ ఉపమానములకు సామ్యం చెప్పడం

(iii) అతని స్వరం మేఘ గర్జన వలె గంభీరముగా నున్నది – ఇందలి అలంకారం

(అ) అర్థాంతరన్యాసాలంకారం

(ఆ) క్రమాలంకారం

(ఇ) అతిశయోక్తి అలంకారం

(ఈ) ఉపమాలంకారం

(iv) యథాసంఖ్యము – అంటే

(అ) ఉపమాలంకారము

(ఆ) అర్థాంతరన్యాసాలంకారము

(ఇ) క్రమాలంకారము

(ఈ) సంఖ్యాలంకారము

**6.** కింది ప్రశ్నల కిచ్చిన జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి : *4×1=4*

(i) ఆమ్రేడితము అంటే

(అ) ఆదేశము యొక్క మొదటి రూపము

(ఆ) ద్విరుక్తము యొక్క పరరూపము

(ఇ) ఎన్నోసార్లు చెప్పబడేది

(ఈ) పైవేవీ కావు

(ii) పల్లె + ఊరు = పల్లెటూరు – ఇందులోని సంధి ?

(అ) గసడదవాదేశ సంధి

(ఆ) ద్విరుక్త టకార సంధి

(ఇ) టుగాగమ సంధి

(ఈ) రుగాగమ సంధి

(iii) 'కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దాలలోని 'ఱడ'. లకు అచ్చు పరంబైనపుడు ద్విరుక టకారంబగు' – ఈ సూత్రానికి ఉదాహరణ

(అ) దుక్కిటెద్దు

(ఆ) పట్టపగలు

(ఇ) నిట్టూర్పు

(ఈ) పైవన్నీ

(iv) 'అతడు చక్రపాణి' ఏ సంధికి ఉదాహరణ

(అ) ద్విరుక్త టకార సంధి

(ఆ) టుగాగమ సంధి

(ఇ) గసడదవాదేశ సంధి

(ఈ) ఆమ్రేడిత సంధి

**7.** కింది జాతీయాల్లో **రెండింటికి** అర్థం రాసి సొంతవాక్య ప్రయోగం చేయండి : *2×2=4*

(i) నీరుకారిపోవు

(ii) మిన్నందుకొను

(iii) ఉలుకూ పలుకూ లేకుండా

(iv) కాలధర్మం చెందు

**8.** కింది సామెతలలో **రెండింటికి** అర్థాలు రాయండి : *2×1=2*

(i) గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించినట్లు

(ii) పెనం మీదనుంచి పొయ్యిలో పడ్డట్లు

(iii) దొంగలు పడ్డ ఆర్నెళ్లకు కుక్కలు మొరిగినట్లు

(iv) ఏ యెండకాగొడుగు పట్టు

**9.** కింది వానికి సరైన పర్యాయ పదాలు ఎన్నుకొని రాయండి : *2×1=2*

(i) నేత్రము

(అ) అక్షి, కరము

(ఆ) కర్ణము, చక్షువు

(ఇ) కన్ను, నయనము

(ఈ) జిహ్వ, లోచనము

(ii) స్త్రీ

(అ) ఇంతి, కుంతి

(ఆ) వనిత, వడతి

(ఇ) మహిళ, క్రాంతి

(ఈ) ఉవిద, సువిధ

## విభాగం – డి

**10.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబివ్వండి : *1×4=4*

(i) రైలు పెట్టెలో చెత్త ఊడుస్తున్న బాలుడికి వృద్ధుడు ఏం చేశాడు ?

(ii) చిత్రగ్రీవం ఏ వయసులో ఏమేం చేయగలిగింది ?

**11.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు క్లుప్తంగా సమాధానం రాయండి : *1×2=2*

(i) సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు. దీనితో మీరు ఏకీభవిస్తారా ? ఎందుకు ?

(ii) గోరంతదీపాలకు, అడుక్కుతినేవాళ్ళకు రచయిత చెప్పిన పోలిక ఏమి ?

**12.** కింది వానిలో **రెండింటికి** అర్థ సందర్భాల్ని రాయండి : *2×3=6*

(i) ఏ స్త్రీ అయినా కుటుంబంలోంచి కాకుండా ఎక్కడినుండి వస్తుంది ?

(ii) ఆదృష్టవంతుడికి కన్నీటితో అభిషేకం జరుగుతున్నప్పుడు.

(iii) ఏం వాయ్ బడుద్దాయ్ ! మూడు నెలలు నిండాయి. ఇంకా ఎగిరే ప్రయత్నాలేం లేవా ?

(iv) నేను అశ్వర్యపడ్డాను అనడం కంటే ఆదిరి పడ్డాను అనడం సమంజసం.

**13.** కింది వానిలో **ఒక** పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతి పదానకి అర్థం రాసి తాత్పర్యాలను వేర్కొనండి : *1×8=8*

(i) అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర ! నీవు శిష్య గణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థుని కృప వేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బని గొనునట్లువెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

(ii) బీదలకన్న వస్త్రంబులు వేర్మి నొసంగుము తుచ్ఛ సాఖ్య సం
పాదనకై యబద్ధముల బల్కకు, వాదములాడబోకు, మ
ర్యాద నతిక్రమింపకు, పరస్పర మైత్రి మెలంగు, మిట్టివౌ
వేదములంచెరుంగుము, వివేక ధనంబిది నమ్ము చిత్తమా !

**14.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×4=4*

(i) అందె వెంకటరాజం కవి వృథా అని వేటిని పేర్కొన్నాడు ?

(ii) మాణిక్యవీణ కవితా సారాంశం విశదపరచండి.

**15.** కింది వానిలో **రెండింటికి** అర్థ సందర్భాల్ని రాయండి : *2×3=6*

(i) ఎవ్వారైన మర్యాద వర్ధిల్లన్ కాంతల జూడకున్న హితమా ?

(ii) దేవకార్యంబు నేడను తెఱవ యోర్తు.

(iii) వానితో నడిచేవీ, వానిని నడిపిం చేవీ అవే.

(iv) విద్యయును యూడుతరముల వెడలవలయు.

**16.** కింది వానిలో **రెండింటికి** వ్యాసరూప సమాధానం రాయండి : *2×5=10*

(i) సీతాన్వేషణకు సుగ్రీవుడు చేసిన ఏర్పాట్లు ఏవి ?

(ii) విభీషణ, కుంభకర్ణుల స్వభావం వివరించండి.

(iii) హనుమంతుడు లంకను దహించిన తీరు వివరించండి.

(iv) యుద్ధానంతరం రాముడు సీతను పరిగ్రహించిన విధం తెల్పండి.